## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అమీన్ పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,బూరుగు నరేష్‌లు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకకి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 31:** వరంగల్ జిల్లా నెక్కొండ లోని చంద్రుగొండ గ్రామానికి చెందిన మహంకాళి ప్రభాకర్ కుమారుడు యశ్విన్ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారులు ప్రేమాసి, యశ్విన్ లను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, బూరుగు నరేష్ తదితరులు చిన్నారులను ఆశీర్వదించారు.


## సొసైటీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు




**తొలి అక్షరం/పాపన్నపేట, మార్చ్ 31:** కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ త్యార్ల రమేష్ ను మెదక్ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పద్మ దేవేందర్ రెడ్డి, షేరి సుభాష్ రెడ్డిలు సోమవారం కొత్తపల్లిలోని ఆయన నివాస గృహంలో పరామర్శించారు. ఆయన సతీమణి సుజాతమ్మ మృతికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.రమేష్ సతీమణి ఆదివారం బిల్డింగ్ పైనుంచి ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన విషయం తెలిసిందే, ఆయనను పరామర్శించిన వారిలో బి ఆర్ఎస్ నాయకులు పద్మా దేవేందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్, మల్లికార్జున గౌడ్, అక్కిరెడ్డి కృష్ణారెడ్డి తోపాటు మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కుమ్మరి జగన్, చావా భాపారావు, శ్రీనాథ్ రావు తదితరులున్నారు

## చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/పాపన్నపేట మార్చ్ 31:** కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి సోమవారం పరామర్శించారు, సుజాతమ్మ మృతి పట్ల ఆయన తీవ్రసంతపం వ్యక్తం చేశారు, ఆయన వెంట పలువూరు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## ముస్లిం సోదరసోదరిమనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు






**తొలిఅక్షరం/పెద్దవంగర:** పెద్దవంగర మండల కేంద్రంలో వడ్డేకొతపెల్లి మజీద్ లొ రంజాన్ పర్వాదినాన ప్రత్యేక ప్రార్ధన లో పాల్గొన్నారు మండల మైనార్టీ అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ నెలరోజులు భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయి.తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోంది.ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్ కే మాల్సుర్. ఎస్ కే రంజాన్. ఎస్ కే సలీమ్. హుసేన్. అబ్బాస్. అమిదుపాషా. సమీర్ పాషా. అలీమ్. మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేసిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పెద్ద కోర్పోల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజ చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి విగ్రహ దాతలుగా తమ తండ్రి జ్ఞాపకార్థం విగ్రహ దాతలుగా ముందుకు వచ్చిన పోరంల ఏకాంబరం, రమేష్, లను రంజిత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్ర చెన్నారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న,బొడ్డుపల్లి యాదగిరి , మెండే కుమారస్వామి, పడాల రవి, కోరే యాదగిరి, మెండే వంశి,బాదావత్ వెంకటేష్, కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

- రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు సేమియా పంపిణీ
- ఎమ్మెల్యే రాంచందర్ నాయక్





**తొలి అక్షరం/నరసింహుల పేట మార్చి 31:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్య విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈద్గా మైదానంలో నమాజ్‌లో పాల్గొని ప్రార్థనలు చేశారు.పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని,మరిపెడ పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు. మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా కృషి కొనసాగుతుంది.అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ముస్లిం పెద్దలను,మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు. అనంతరం ప్రజలతో ముచ్చటించి, వారి అభిప్రాయాలు స్వీకరించారుఅనంతరం నరసింహులపేట.మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించి పలువురికి సేమియాలు పంపిణీ చేశారు ప్రత్యేక ప్రార్థనలు ముస్లిం సోదరులు తెలిపా రు.



## తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ

- ప్రతి పేదవాడు సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలిఅక్షరం/మార్చి 31(నర్సంపేట):** నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ఉగాది పండుగ పురస్కరించుకొని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కలెక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ పథకం నిరుపేదలకు ఇంట్లో ప్రతిరోజు పండగే భవిష్యత్తులో తెలంగాణలో ఏ ప్రభుత్వం ఉన్నా సన్న బియ్యం పథకం రద్దు కాదు అని అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. కేవలం నియోజకవర్గంలో నెలకు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి,నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,వేముల సాంబయ్య,సిద్ధన రమేష్, పాలాయి రవి,బండి హరీష్,గజ్జి రాజు నియోజకవర్గ నాయకులు ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఈద్గా మైదానంలో నమాజ్ ప్రార్థనలు





**తొలిఅక్షరం/నెక్కొండ మార్చ్ 31:** వరంగల్ జిల్లా నెక్కొన్న మండల కేంద్రంలో పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని,నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి,పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రంజాన్ అనేది నిస్వార్థతకు,ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం.ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుంది. అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది.ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు.మీ కుటుంబాల్లో ఆనందం,శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా కృషి కొనసాగుతుంది. అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు.అనంతరం ప్రజలతో ముచ్చటించి,వారి అభిప్రాయాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలోనర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,కొల్లి వెంకట సుబ్బారెడ్డి,మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్, తాజ్ హోటల్ సోదరులు షమీం షఫీక్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మహ్మద్ ఖలీల్,దొడ్డ విజయ్,తాళ్లూరి నరసింహస్వామి, పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొత్తకొండ గణేష్, పేరాల ఉపేందర్, పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,మూసిన శ్రీనివాస్,గుంటుపల్లి ప్రభాకర్ రావు,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి,వజ్రాల వెంకట్ రెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి,రామారపు రాము,యాకుబ్ పాష,ఇబ్రహీం ఎండి,అఫ్జల్ అమీర్, యాకుబ్ పాషా,సలీం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరెడ్డిచే రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వేప మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య




**తొలిఅక్షరం/నెక్కొండ మార్చి 31:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ పట్టణం ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని, ముస్లిం సోదరులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే మాధవరెడ్డి సోదరీ సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నెక్కొండ పట్టణం ఈద్గా మైదానం స్థలంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిచే వేప మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు జీవులకు చెట్లే జీవనాధారం కనుక కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడుతూ కొన్ని సంవత్సరంల నుండి అక్కడ ఇక్కడ మొక్కలు నాటడం అలవాటు చేసుకొని కార్యాలయలు గుడులు బడులు మొక్కలు నాటడం సమ్మయ్య చేసే సామాజిక సేవా కృషి నిజమే అద్భుతం. కానీ ప్రభుత్వ పంచరాయి 2 ఎకరాలు భూమి ఇతనికి ఏర్పాటు చేపిస్తా అన్నారు. ఇట్టి భూమిలో మొక్కలు నాటి చెట్లను పెంచి అడివి నీ ఏర్పాటు చేయవచ్చని సమ్మయ్య ను అభినందించారు. ప్రముఖ వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ నా సేవా బావను గుర్తించి నేను మొక్కలు నాటి చిట్టడివి చేయడానికి భూమి సహాయం చేస్తా అన్నందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి హృదయపూర్వక అభివందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్ మసీద్ కమిటీ కోశాధికారి ఎస్.కె పాష సయ్యద్ షమీం ఇబ్రహీం ఖాన్ మహమ్మద్ అఫ్జల్ మహమ్మద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

